***RELEASED FROM***
***CPI(M) state office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

# CPI - CPI(M)

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 2 అక్టోబర్, 2018.

## కుల దురహంకార హత్యలను ఖండిస్తూ అక్టోబర్ 3న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి.

కులదురహంకార హత్యలను ఖండిస్తూ, కులాంతర వివాహాలు చేసుకున్న వారి రక్షణకు చట్టం తీసుకురావాలని కోరుతూ సిపిఐ, సిపిఐ(యం) రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో విజయవాడలోని దాసరి భవన్‌లో అక్టోబరు 3వ తేది ఉదయం 10 గంటలకు సదస్సు జరుగుతున్నది. ఈ సదస్సులో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, విసికె పార్టీ జాతీయ అధ్యక్షులు తిరుమావలన్, ప్రముఖ వైద్యులు జి.సమరం తదితరులు పాల్గొంటారు.

కేంద్రంలో ఆరెస్సెస్ కనుసన్నల్లో పని చేస్తున్న బిజెపి ప్రభుత్వ ప్రోత్సాహంతో మతోన్మాద శక్తులకు పగ్గాలు లేకుండా పోయాయి. నేరస్తులను కఠినంగా శిక్షించాల్సిందిపోయి కాపాడడానికి ప్రయత్నం జరుగుతుంది. బిజెపికి మిత్రపక్షాలుగా చేరిన టిడిపి, టిఆర్ఎస్ కూడా వాటిని నియంత్రించకపోగా ప్రోత్సహిస్తున్నాయి. రాష్ట్రంలో కూడా మితవాద శక్తులు బలపడుతున్నాయి. శాస్త్రీయ ఆలోచన, హేతువాదం, అభ్యుదయ భావనలపై దాడి జరుగుతోంది. కుల దురహంకారం పెచ్చరిల్లుతోంది. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి రక్షణ లేదు. కుల దురహంకార శక్తులు సోషల్ మీడియా వేదికగా హత్యలను, హంతకులను బలపరుస్తూ పోస్టులు పెడుతున్నారు. సామాజిక ఉద్యమాలకు, సంస్కరణోద్యమాలకు, వామపక్ష, అభ్యుదయ, హేతువాద, నాస్తికవాద ఉద్యమాలకు పుట్టినిల్లయిన మన తెలుగునాట పెచ్చరిల్లుతున్న కుల దురహంకారం ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. దళితులపై ప్రత్యేకించి ఈ దాడులు కేంద్రీకరించబడ్డాయి. ప్రగతిశీల దృక్పథం గల సంస్థలు, శక్తులు ఐక్యంగా వారి రక్షణ కోసం చట్టం చేయాలని పోరాడాలి.

కావున ఈ సదస్సులో దళితులు, గిరిజనులు, అభ్యుదయ వాదులు, కులాంతర వివాహాలను ప్రోత్సహించే ప్రజాతంత్రవాదులు, కులాంతర వివాహం చేసుకున్న దంపతులు హాజరు కావాలని కోరుతున్నాము.